# అశ్విని నక్షత్రము

అశ్విని నక్షత్రము 4 పాదములు, మేష రాశి యందు 0 భాగల నుంచి 13 భాగల 20 లిప్తల వరకు ఉండును.

| | | |
|---|---|---|
| మొదటి పాదము | 0.00 నుంచి 3.20 | - చూ |
| రెండవ పాదము | 3.20 నుంచి 6.40 | - చే |
| మూడవ పాదము | 6.40 నుంచి 10.00 | - చో |
| నాలుగవ పాదము | 10.00 నుంచి 13.20 | - ల |

2. జనన సమయమున దశాధిపతి కేతుదశ - 7 సంవత్సరములు
3. నక్షత్ర రాష్యాధిపతి - అంగారకుడు/కుజుడు
4. నక్షత్ర గణము - దేవ గణము
5. నాడి - ఆది నాడి
6. ఇది సవ్య నక్షత్రము
7. పురుషజాతి నక్షత్రము
8. అదృష్ట వారము: - గురువారము
9. ఉపవాస వారము: - బుధ వారము
10. అదృష్ట దిశ : - తూర్పు
11. అదృష్ట రంగు : - తెలుపు
12. ఉంగరము నందు దరించ వలసిన రాయి : - పుష్య రాగము
13. అదృష్టపు సంఖ్యలు : - 3, 21, 30
14. శుభ నక్షత్రములు: - భరణి, ఆరుద్ర, హస్త, స్వాతి, శ్రవణం, శతభిషం వీరికి శుభములు.
15. అశుభ నక్షత్రములు: - కృత్తిక, పుష్యమి, ఆశ్లేష అనూరాధ, జ్యేష్ట, ఉత్తరాభాద్ర మరియు రేవతి మిగిలిన నక్షత్రములు సామాన్యము.

sakalapoojalu

## అశ్విని నక్షత్ర వివిధ పాదములందు జన్మించిన దోషములు

1వ పాదము నందు జన్మించిన పితృగండము, శిశువునకు కూడా దోశము. ఈ దోషము 3 నెలల వరకు ఉండును. 2, 3, 4 పాదములు దోషమైనందున సామాన్య శాంతి జరిపించవలెను. తండ్రి, శిశువుయొక్క (ముఖావలోకన) ముఖము మంత్రములతో నూనెలో చూడవలెను. అశ్విని ప్రారంభ 3 ఘడియలు అరిష్టము.

అశ్విని నక్షత్రములో జన్మించిన వారు శక్తి సామర్ధ్యములు కలవారు 2, 3, 4 పాదములందు జన్మించిన కుటుంబ అభివృద్ధి చెందును. సేవకా వృత్తి నుండి అభివృద్ధి చెందును. అలంకార ప్రియుడు, భార్య బిడ్డల వలన సంతోషించును. త్వరితగతుడు, బలశాలి, స్త్రీ వాంఛ కలవాడు, నిదానముగా మాట్లా డును ఇతని జీవనాభివృద్ధి ఉత్తర- దక్షిణ దిశలందు గాని తూర్పు నందు గాని జరుగును. గృహము కూడా దక్షిణ వీధి లేక తూర్పు దిశలందు గాని గృహ నిర్మాణము జరుగును. పరగ్రామ నివాసి అగును.

మంచి వంశామునందు జన్మించి ఉండును. సామాన్యముగా యితడు ఇంటికి పెద్దవాడుగా ఉండును. ఈతని రంగు చామన ఛాయ కలిగి ఉండును. వేడి శరీరము, దీర్ఘాయుష్యమంతుడు అగును. చిన్న తనమున వీరికి మాటలు ఆలస్యముగా వచ్చును. పొడుగైన వాడు, దుర్జనులను మంచి మార్గమున నడిపించు వాడు అగును. విద్యలో ఆటంకములు అలుగు చుండును. ఈ నక్షత్రమువారికి బంధు మిత్రుల వలన నిందలు తప్పవు. 40 సంవత్సరముల వరకు స్థిరమైన వసతులు - స్థిరాస్థి అభివృద్ధి చేయును . స్వార్జితము అధికముగా ఉండును. 40 నుండి 45 సంవత్సరముల మధ్య భార్య వలన గాని కుటుంబము వలన గాని ఇబ్బందులు ఎదురగును. జీవితమును గూర్చి 60 సంవత్సరములలో ఆందోళన, భయం, ఇతరులకు లోబడియుండి మంచివాడు అనిపించుకొనును . దైవ భక్తి ఎక్కువ. మొత్తము మీద ఈ నక్షత్ర జాతకుల జీవితమూ సుఖముగాను ఆధ్యాత్మిక దృష్టి కలిగి ముందుకు సాగి పోవును.

ప్రతి నిత్యమూ పైన సూచించ బడిన శుభ నక్షత్రములందు క్రొత్త పనులు ప్రారంభించుట, పెద్దవారితో పరిచయము, ధనాదాయము మొదలగు శుభ ఫలితములు కలుగును. చెడు నక్షత్రము లందు ఎవరికైన వస్తు వులుకాని పైకము కాని ఇచ్చిన తిరిగిరాదు.



sakalapoojalu

వివాహ విషయమున ఏక నక్షత్రమైన మధ్యమము. ఈ నక్షత్రమందు జన్మించిన స్త్రీకి కృత్తిక, పునర్వసు మరియు జ్యేష్ట నక్షత్రదినము లందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు. ఈ నక్షత్రమునకు అంగారక దోషము లేదు. వదూవరులకు ఏకనాడి యైనను వివాహ దోషము లేదు.

sakalapoojalu